బుధవారం, తెలంగాణ
16 జూలై 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# ఉద్యమాల నిర్మాణమే దోపిడి నివారణకు మార్గం

**ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**




**వరంగల్, నర్సంపేట, జులై15 ( నినాదం) :** పాలకుల విధానాలతో ప్రజల మధ్యన అసమానతలు పెరిగి దోపిడీకి గురవుతున్నారని అందుకు ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ప్రజా ఉద్యమాల నిర్మాణమే ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి కుటుంబాల కార్యకర్తలు ప్రజలు ఎంసిపిఐ(యు) పార్టీలో జాతీయ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు మద్ది కాయల అశోక్ ఓంకార్ గాదగోని రవి పెద్దారపు రమేష్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్లో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులను, ప్రజా ఉద్యమాలను బలహీనపర్చాలని పాలకులు అన్ని విధాల కుట్రలు చేస్తున్నారని నిర్బంధాలను ప్రయోగించి కుట్ర కేసులు పెడుతున్నారన్నారు. సమాజంలో దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉద్యమాలు ఉంటాయని ఎంత అణగదొక్కితే అంతకు రెట్టింపు స్థితిలో బలపడతాయని అయితే దోపిడి వర్గాలకు ఉన్న ఐక్యత కమ్యూనిస్టుల మధ్యన లేకపోవడం పాలకులకు ఒక వరంగా మారింది అన్నారు. సమాజంలోని సంపద అందరికీ సమానంగా దక్కేలా శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా కమ్యూనిస్టులు సామాజిక తరగతులు ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తే తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) కమ్యూనిస్టులు ఐక్యతకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నదని కార్యకర్తల్లో బలహీనతలను లోటుపాట్లను సరిచేసి సరైన దృక్పథంతో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పనిచేస్తున్నాయని ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ భూములకు సైతం పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా తమ స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలే పేద ప్రజల సమస్యలు పరిష్కారం చూపాయని అన్నారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదేలు మహమ్మద్ అబ్బు తాటికాయల రత్నం సింగారపు దాసు మాధవి మీరు నిసా రామస్వామి రమేష్ లక్ష్మణ్ ఆశా బేగం అనిల్ సుభాష్ కుమార్ కోటేశ్వర్ యాకయ్య బాబు రాజు రఘుపతి స్వప్న కళ లావణ్య రేణుక ముంతాజ్ ఉమాదేవి తదితరులతోపాటు వెయ్యి మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వల్లపు ఉపేందర్ రెడ్డి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ కన్నం వెంకన్న వంగల రాగసుధ కనకం సంధ్య మాస్ సావిత్రి గడ్డం నాగార్జున కర్ర రాజిరెడ్డి సుంచు జగదీశ్వర్ నాగెల్లి కొమురయ్య కొత్తకొండ రాజమౌళి మహమ్మద్ ఇస్మాయిల్ లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి.. నిధులు మంజూరు

**ఆయా ప్రాంతాలలో పర్యటించిన కూన శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్, జులై 15 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్ "ఏ" ప్రాంతాలలో ప్రజలకు కావలసిన సిసి రోడ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు శ్రీశైలం గౌడ్ ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో 97 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో కూన శ్రీశైలం గౌడ్ స్థానిక ప్రజలతో కలిసి పర్యటించి రోడ్లను పరిశీలించారు. అందులో భాగంగా శ్రీరామ్ నగర్ బస్ స్టాప్ నుండి అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న హెచ్ఎంటి స్థలం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టుటకు 49 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రగిరి నగర్ లో బంగారు మైసమ్మ ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టుటకు 48 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు కూన శ్రీశైలం గౌడ్ వివరించారు. ప్రాధాన్యత క్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపడుతామని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నందుగౌడ్, శ్రీనివాస్ గుప్తా, రమేష్ గౌడ్, రాంచంద్రయ్య, విశ్వనాథ్, బాలయ్య, మహేష్, సత్యమ్మ, బందెల్లి, నజీర్ షేక్, గంగమ్మ, సురేష్, రవి, లక్ష్మణ్, గుమస్తా మధు, రఘురెడ్డి, సతీష్ నేత, సంతోష్ యాదవ్, కావలి శ్రీనివాస్, వెంకటేష్, శివ, అమర్ లాల్, కృష్ణ, బాలరాజ్, కైలాష్, వెంకట్ గార్లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాసేవ అనేవి అభివృద్ధిలో పోటీపడాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, జూలై 15(నినాదం) :** రాజకీయాల్లో అభివృద్ధి, ప్రజాసేవ అనేవి చాలా ముఖ్యమైన అంశాలని, ప్రజాస్వామ్యంలో సంక్షేమం, అభివృద్ధి పై పోటీ పడాలని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన సంఘటన పై ఆయన మీడియా తో మాట్లాడారు. బోనాల పండుగకు ఆలయాలకు ఇచ్చే రూ 69 లక్షలను కోటి ఇరవై లక్షల తీసుకొచ్చే విధానంగా ప్రభుత్వంతో పోరాడాలని తెలిపారు. మహిళా కార్పొరేటర్ లు అని చూడకుండా అగౌరంగ మాట్లాడడం, కార్పొరేటర్ భర్త పై దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. దౌర్జన్యాలతో అభివృద్ధి కాదని, గొడవలు లేకుండా, నిర్మాణాత్మక చర్చలు, సహకారం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని వెల్లడించారు, ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారాలు కనుగొనడం. పారదర్శకత జవాబుదారీతనం పాటించడం నాయకత్వ లక్షణమన్నారు. విభిన్న అభిప్రాయాలను గౌరవించి, సహకరించాలని, దీర్ఘకాలిక ప్రణాళికలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టలని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ప్రజల నమ్మకాన్ని సంపాదించి, వారి జీవితాలను మెరుగుపరచడానికి పని చేయాలని.. గొడవలు, గందరగోలాలతో కాదు అని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో పెత్తనాలు, పోటాపోటీలు కాదు అభివృద్ధిలో పాటుపడాలన్నారు.

# గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ**



**డోర్నకల్/మరిపెడ జులై 15(నినాదం):** టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్యాంపెయిన్ లో టీఎస్ యుటిఎఫ్ మురళి కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని పెండింగ్ లో ఉన్న డి ఏ లను క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏస్సి,ఎస్టీ గురుకుల పాఠశాలలను సందర్శించి అశాస్త్రీయంగా ఉన్నటువంటి, విద్యార్థులకు తీవ్ర ఒత్తిడికి లోను చేస్తున్న గురుకుల పాఠశాల సమయాన్ని మార్చాలని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు కూడ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,కేర్ టేకర్ మరియు వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు. కేజీబివి ఉపాధ్యాయులకి మినిమం టైం స్కేల్ మంజూరు చేస్తూ వారిని రెగ్యులరైజ్ చేయాలాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్దనా చారి,మండల అధ్యక్షులు లింగా నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, కోశాధికారి కొండా రాష్ట్ర,మండల కమిటీ సభ్యులు నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్‌లు మాకొద్దు...!



**మహదేవపూర్ జులై 15, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని ఎర్ర చెరువు, మందరం చెరువు రిజర్వాయర్ల కింద నిర్వహిస్తున్న కెనాల్ పనులను ఆపు చేయాలని మహాదేవపూర్ మండల రైతులు ముక్తకంఠంతో విభేదించారు. సోమవారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబుకు మండల రైతులు తమ సమస్యలను వివరించగా మండల పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ వివరాలు అభ్యంతరాలు తెలిపాలని రైతులకు సూచించారు. దీంతో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగాఎర్ర చెరువు, మందరం చెరువు క్రింద భూములు కోల్పోతున్న రైతులు తమ వివరాలతో పాటు అభ్యంతరాలను ముక్తకంఠంతో తమకు ఈ కెనాల్ పనులు నిర్వహించవద్దని తేల్చి చెప్పారు. ఈ విషయమై మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం దిశగా తీసుకువెళ్తానని చైర్మన్ తిరుపతిరెడ్డి రైతులకు వివరించారు.

# బాల బాలికల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు



**కమలాపూర్ జులై 15 (నినాదం):** మానవ అక్రమ రవాణా, మహిళలు, బాల బాలికల రక్షణ ప్రత్యేక చట్టాల పై మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న సి ఐ శ్యాం సుందర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వేగంగా విస్తరిస్తున్నదని,స్వార్థం కోసం ఒక మనిషి మరో మనిషిని అమ్మడం దోసుకోవడం జరుగుతున్నదని ,వారికి ఇష్టం లేకపోయినా అందులో భాగస్వాములను చేస్తున్నారని అన్నారు. ఇందులో భయభ్రాంతులకు గురిచేయడం లొంగతీసుకోవడం మంచి జీవితాన్ని ఇస్తామని నమ్మ బలకడం వంటి చర్యల వల్ల ఇందులోకి లాగలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి విషయాలపై ఎలా జాగ్రత్తగా ఉండాలి వాటినుండి ఎలా రక్షణ పొందాలని అని తెలియ చేసే చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు,వేధింపుల నుండి వాటిని మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళా హక్కుల చట్టాలు,మహిళా సాధికారత,పలు విషయాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి అనిత, ఎస్సైలు సుధాకర్, మధు,డి ఎం సి కల్యాణి,స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు కేటాయించిన భూమి పరిహారంగా

# రైతులకు 300 గజాలు





**ధ్రువీకరణ పత్రాలు అందజేసిన శాసనసభ్యులు కాలే యాదయ్య**

**చేవెళ్ల, జులై 15(నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 180 లో 99-14 గుంటల భూమిని ప్రభుత్వం గోశాలకు కేటాయించింది, ఈ నేపథ్యంలో మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం మోయినాబాద్ మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోరైతులకు 300 గజాల చొప్పున ప్రొవిజనల్ అలాట్మెంట్ పట్టాలను ధృవీకరణ పత్రాలను శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణిచేశారు.

**మరోవైపు రైతుల ఆందోళనలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామంలో సర్వే నం.180కి చెందిన 99.14 ఎకరాల భూములు, గత 70 ఏళ్లుగా స్థానిక రైతుల చేతుల్లో సాగు చేయబడుతూ, వారికీ జీవనాధారంగా నిలుస్తున్నాయి. అయితే, తాజాగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకొని, అక్కడ గోశాల నిర్మాణం చేస్తామని చెబుతుంది.మొయినాబాద్ మండలం యెన్కెపల్లిలో రైతులపై దౌర్జన్యంగా, ప్రభుత్వం భూదాహానికి పాల్పడుతోందని గత పది రోజులుగా రాత్రి పగలు అని తేడా లేకుండా తమ భూముల కోసం న్యాయపోరాటం చేస్తున్న రైతులను పట్టించుకునే నాధుడే లేదని రైతులు వాపోతున్నారు.

**రైతులపై పోలీసుల అత్యుత్సాహం**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవో ల సమక్షంలో కొంతమంది రైతులను ఎంపీడీవో కార్యాలయానికి తీసుకెళ్లి ఎకరానికి 300 గజాల చొప్పున దొంగచాటుగా పట్టాలు ఇచ్చారు.కానీ అందులో కొంతమందికి పొలమే లేదని,ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చిన రైతులపై భారీగా పోలీసులు లాఠీచార్జ్ చేశారు. కొంతమందిని అరెస్టు చేసి, నాలుగు గంటల పాటు వాహనాల్లో నిర్బంధించి చివరికి మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో బైండ్ ఓవర్ చేశారని మండిపడ్డారు.

**రైతులకు టిఆర్ఎస్ బిజెపి నాయకులు మద్దతు**

బిఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డి గారు, మొయినాబాద్ మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు. రైతులకు మద్దతుగా వచ్చారు. ప్రభుత్వ తీరుపై ప్రశ్నించగా వారిని కూడా అక్రమంగా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని కాంగ్రెస్ పార్టీ పాలనలో భూదాహానికి పరాకాష్టగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ శాఖ, రెవెన్యూ అధికారులు ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారు. ఇది రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమేనని,సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి గోశాలకు భూమిని కేటాయించడాన్ని పునఃసమీక్ష జరిపి, రైతులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బోనాల పండుగ చెక్కుల పంపిణీలో

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర దాడులు



**అల్వాల్, జూలై 15 (నినాదం):** బోనాలఉత్సవములు - 2025 నకు సంబంధించి మల్కాజిగిరి నియోజకవర్గం సంబంధించి బోనాలు నిర్వహించు దేవాలయములకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా శ్రీ బీర్ల ఐలయ్య గారు, స్థానిక శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు మల్కాజిగిరి నియోజకవర్గమునకు సంబంధించిన కార్పొరేటర్లు మరియు దేవాదాయ శాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ రాజా సంజయ్ గోపాల్ సైచర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశంమరియు బోనాలు నిర్వహించు దేవాలయములకు సంబంధించిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భూభారతి సమస్యలపై సమీక్ష...



**మహాముత్తారం, జూలై 15(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి సమస్యలపై మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం సమీక్ష నిర్వహించి భూభారతిలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ బాస్కర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు “షీ టీం భరోసా”.

**మహిళల పట్ల తప్పు తప్పుగా ప్రవర్తిస్తే తాటతీస్తాం**

**ఎస్సై శ్యాంసుందర్**





**చేవెళ్ల జులై 15(నినాదం):** మహిళల పట్ల తప్పక ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళలను భద్రత రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఎస్సై శ్యాంసుందర్ సూచించారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల బోడంపహాడ్ గ్రామ శివారులోని మాజీ సర్పంచ్ యాదిరెడ్డి పొలంలో కలుపుతీస్తున్న మహిళలకు ఎస్సై శ్యాంసుందర్ బృందం కల్పించింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్యాంసుందర్ మాట్లాడుతూ మహిళ భద్రత రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం అని అన్నారు. ఈ బృందం ముఖ్యంగా మహిళల పట్ల వేధింపులు దాడులను అరికట్టడానికి పనిచేస్తుందని అన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేయాలనీ అన్నారు. మహిళలకు ఎక్కడ ఆపద ఎదురైన షీ టీం ముందుంటుందని అన్నారు. మహిళలకు బాలికలకు వారి హక్కుల భద్రత గురించి షీ టీం పని చేస్తుందని అని అన్నారు. బేధింపులకు పాల్పడిన వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటుంది అదేవిధంగా కౌన్సిలింగ్ కూడా ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను అనుక్షణం గ్రహిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లు వాడుతూ మంచికంటే చెడుని ఎక్కువ ఆచరించి చెడు దారి పడుతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్లో వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడదు, అదేవిధంగా ఓటీపీలను ఎవరికి పడితే వాళ్లకు చెప్పకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రవీందర్,మల్లేష్, రేష్మా బేగం,వైద్యనాథ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా

# వన మహోత్సవం




**అల్వాల్, జూలై 15 (నినాదం):** పచ్చదనం పెంపొందించడం అందరి బాధ్యత మొక్కలు పెంపకాన్ని ప్రతి ఒకరు బాధ్యతగా భావించాలని ఏటీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ ఉమా నాగలక్ష్మి అన్నారు. విద్యార్థి విద్యార్థులు ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డిపోలీస్ సిబ్బందికి చెట్లతో సత్కరించారు. ప్రిన్సిపాల్ ఉమానాగలక్ష్మి , ఏడి శైలజ, టెన్స్ ఇంచార్జ్ రామకృష్ణ, ఈ ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, పిటిఐ వంశీ, ఏవో మల్లికార్జున్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో

# అంతరాయం

**బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు**




**జవహర్‌నగర్, జూలై 15 (నినాదం):** సిఆర్ పిఎఫ్ సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే 11 కె.వి చెన్నాపూర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నాపూర్ పీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను కత్తిరించడం విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ కారణంగా సిఆర్పిఎఫ్, అరుంధతి నగర్, మల్లెలగూడ, ఫరానగర్, ఫరూక్ బస్తి, మల్కారం ,గోశాల ,డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నినాదం

బుధవారం
16-7-2025

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## భార్య భర్తల పంచాయతీలో తీవ్ర ఘర్షణ





**ఇద్దరి యువకుల దారుణ హత్య..!**
**అమ్మాయి వర్గం సఫారీ గ్యాంగ్ ను తీసుకొచ్చా రని అబ్బాయి వర్గం ఆరోపణ**
**ఇరువర్గాల మధ్య ఘర్షణ.. ఇరువర్గాల ఇద్దరు వ్యక్తులు మృతి**
**సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సుగ్లాంపల్లి వద్ద ఘటన**

**సుల్తానాబాద్,జూలై 15,(నినాదం):** భార్యాభర్తల పంచాయతీ వివాదంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురైన ఘటన సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి చిన్నకల్వల గ్రామాల మధ్య గల ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ లో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరా ల ప్రకారంపెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన మోటం మారయ్యకు, పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన లక్ష్మితో 20 సంవ త్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరూ కూతుర్లు ఉన్నారు.కుటుంబ కలహాల నేపథ్యంలో మారయ్య,లక్ష్మి మధ్య విభేదాలుతలెత్తడంతో భార్య లక్ష్మి తమ పుట్టింట్లోనే ఉంటుంది. భార్యాభర్త ల మధ్య పలుసార్లు గొడవ జరగడంతో భర్త మార య్య పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భర్త మారయ్య,భార్య లక్ష్మి ఇరువురి పెద్ద మనుషుల సమక్షంలోమాట్లాడుకుంటామని పో లీస్ స్టేషన్ లో ఒప్పుకున్నారు. మంగళవారం ఉద యం ఇరువర్గాల పెద్దమనుషుల సమక్షంలో సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి - చిన్నకల్వల గ్రామాల మధ్య గల ఓరియల్ ఎస్టేట్ వెంచర్ లో భార్యాభర్తల పంచాయతీ ఏర్పాటు చేశారు. పెద్ద మనుషుల సమక్షంలో కుటుంబ కలహాల గురించి మాట్లాడుకుంటుండంగానే,ఇరువర్గాల మధ్య మా ట మాట పెరగడంతో భార్య లక్ష్మి బంధువులు, భ ర్త మారయ్య బంధువులపై విచక్షణారహితంగా మరణాయుధాలతో దాడి చేశారు.ఈ దాడిలో భా ర్య లక్ష్మి బంధువులు, భర్త మారయ్య అతడి త మ్ముడు మల్లేశంపై ఒక్కసారిగా దాడి చేయడం తో మోటం మల్లేశం(40) తీవ్ర రక్తస్రావం తో అక్కడిక క్కడే మృతి చెందాడు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన భార్య లక్ష్మి సోదరుడు గాండ్ల గణేష్ (35)పై దాడి జరగడంతో తీవ్ర రక్తస్రా వంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనస్థలానికి చేరుకొనిమారయ్య తమ్ము డు మల్లేశం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే లక్ష్మి సోదరుడు గణేష్ డెడ్ బాడీని మా ర్చురీ కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మారయ్య మరో తమ్ముడు మధునయ్య పై, మధునయ్య తండ్రి సారయ్య పై కూడా తీవ్రంగా దాడి జరగడంతో సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించి, వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.అయితే ఈ దాడి పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందా.. లేదా మారయ్య భార్య లక్ష్మి బంధువులు సుపారీ గ్యాంగ్ తో హత్య చేయించా రా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ దాడి జరిగిన తర్వాత భార్య లక్ష్మి బంధువులు, సంఘటన ప్రదేశం నుంచి పరారైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఘటన స్థలానికి చే రుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.%అ

## బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీగా శ్రీనివాస్ గౌడ్

**గోదావరిఖని జులై 15 (నినాదం):** సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గోదావరిఖని ఓసిపి 5 ఫిట్ సెక్రటరీగా నియమితులైన జనగామ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిసి సంఘం సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, బీసీ సంఘం లైజనింగ్ ఆఫీసర్ పెరుమళ్ళ శ్రీనివాస్, బీసీ సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు పెంచాలా తిరుపతి,మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ముందుకు వచ్చి అందిన రిజర్వేషన్ సద్వినియోపరుచుకోవాలని కోరుతూ స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. గని మేనేజర్ అనిల్ గబాలి, గంధం రాములు.



సింగరేణి బీసీ సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు కత్రోజ్ మోహన్. మంద రమేష్ గౌడ్. చిందం శ్రీనివాస్. తిరుపతి. ప్రభుదాస్. అరగంట కృష్ణ.ఎల్ ఆంజనేయులు. పిడుగు శ్రీనివాస్. బద్రీ శంకర్. నేరెళ్ల సదయ్య. నామిని శ్రీనివాస్. ఉదయభాను. బి వెంకట నరసయ్య. భక్తి శీను.వంశీకృష్ణ. రాయుడు శ్రీనివాస్. దశరథం. కందికట్ల. సమ్మయ్య. బుద్రసధీ, పైడాకులసంపత్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలి

**హర్ష మల్హోత్ర,**
**కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 15 (నినాదం న్యూస్)**
కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అదనపు ఎస్పి చిత్తరంజన్, కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి భరత్ లతో కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి హర్ష మల్హోత్రా మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని, నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని, ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాకు ఎంపికైందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం ప్రతి ఆస్పిరేషనల్ జిల్లాలో నీతి అయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతులు కల్పన కొరకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రతి ఆస్పిరేషనల్ ప్రాంతంలో కేంద్ర మంత్రులు పర్యటించి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా పి. వి. టి. జి. గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతులు, ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, వైద్య సేవలు, సామాజిక భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జల్ మిషన్ క్రింద శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన వారందరికీ 100 రోజులు పని కల్పించాలన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. పోషణ్ అభియాన్ క్రింద గర్భిణులు, బాలింతలు, బరువు, ఎత్తు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు.
స్వచ్ఛ అంగన్ వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అర్హులైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లు 3 వేల 500 కుటుంబాలకు అందరికీ నివాస గృహాలు నిర్మించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్రమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మిషన్ కింద నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి రీడింగ్ గదులు, లైబ్రరీ గది, మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు.

## క్రిప్టో కరెన్సీ మోసాలను ప్రభుత్వం అరికట్టాలి

**కరీంనగర్, జులై 15 నినాదం :** క్రిప్టో కరెన్సీలో వందల కోట్ల రూపాయలు చేతులు మారి... చాలా మంది అమాయకులు నష్ట పోయిన ట్లు వార్తలు వస్తున్నట్లు కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో మంగళవారం రోజు కాశ్మీర్ గడ్డ ఓ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,ఎంతో కష్టపడి సంపాధించుకున్న డబ్బును ఏదో ఒక ఆశ చూపి మోసం చేసి అమాయక ప్రజలను ముంచుతున్నారని తెలిపారు. క్రిప్టో కరెన్సీ మోసం చేసిన వారి పై పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీస్కోవల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేశారు. క్రిప్టో కరెన్సీ మోసం ద్వారా కరీంనగర్ జిల్లాలో 400 కోట్ల రూపాయల ఫ్రాడ్ జరిగి. అమాయక ప్రజలు మోసపోయి డబ్బులు నష్టపోయారని వార్తల్లో వస్తున్నాయని అన్నారు. క్రిప్టో కరెన్సీ చేతులు మారడంలో కొంత మంది పేరుగల రాజకీయ నాయకులు ఉన్నట్లు కూడ వార్తల్లో రావడం జరిగిందని తెలిపారు. ప్రజలను క్రిప్టో కరెన్సీ ద్వారా వందల కోట్లు మోసం చేసిన రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నా ఎంతటి స్థాయి నాయకులైన తప్పకుండ విచారణ జరిపి వారి పై చర్యలు తీస్కోవాలని



డిమాండ్ చేశారు. మోస పోయిన అమాయక ప్రజల సొమ్మును రికవర చేసి ఇప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని బీజేపి తరుపున డిమాండ్ చేశారు. ఈ రోజు చాలా మంది బాధితులకు ప్రాంసరీ పేపర్లు, బ్లాంక్ చెక్కులను ఇచ్చి మోసాలకు పాల్పడ్డట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఇంకా ప్రజలను డబ్బులు ఇస్తామంటూ.... మభ్యపెడుతున్నారని తెలిపారు. దీని పై సరియగు విచారణ చేయాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ పై ఉందని డిమాండ్ చేశారు. ఆశ పెట్టి, మభ్య పెట్టి నిబంధనలను ఉల్లంఘించి... ప్రజలను మోసం చేసి వందల కోట్లు దేశాలు దాటిస్తున్న వారి పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి వారి పై చర్యలు తీస్కోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఫైనాన్స్ ల పేరిట మోసం జరిగితే.... ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ లో మెగా, ఇండియన్ అంటూ సంస్థల పేర్లను మార్చి మోసాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా ప్రజలను దోచుకునే దొంగలను దొరకబట్టే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. రాబోయే రోజుల్లో ఇది ఇంకా సమస్యగా మారి ప్రజలు పెద్ద ఎత్తున మోసాల భారిన పడాల్సి వస్తుందని తెలిపారు. కమీషన్లు వస్తాయని ఆశపడి చాలా మంది ప్రజలు ముఠాల మాటలకు మోసపోయి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇలా చాలా ముఠాలు ఒక్కొక్క రూపంలో పేర్లతో క్రిప్టో కరెన్సీ మోసాలను యదేచ్ఛగా సాగిస్తున్నారని గుర్తు చేశారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, కరీంనగర్ ఇలా చాలా ప్రాంతాలకు విస్తరించి క్రిప్టో కరెన్సీ మాయాజాలం లో ప్రజలు చిక్కుకుని మోస పోయారని తెలిపారు. ప్రాంసరీ నోట్లు, భాండ్లు, బ్లాంక్ చెక్కులు రాయించాల్సి వచ్చిందని భాధితుల పక్షన పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో విచారణ చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ మోసం వెనుక ఉన్న రాజకీయ మోసగాళ్ళు దొంగల ముఠా బయటపడుతుందని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో మోసాలు చేసి ప్రజల జీవితాలతో ఆడుకునే రాజకీయ పెద్దలు ఎవరు ఈ మోసం ఏ రాజకీయ నాయకుల ప్రాత్ర ఉంది ఇన్న కొనంలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశం లో బీజేపి మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్య

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 15 (నినాదం):**
చదువుకోవడం ఇష్టం లేదని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కమలాకర్ కథనం ప్రకారం..లింబుగూడకు చెందిన శేఖర్ (17) ఆసిఫాబాద్ లోని ఓ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పది రోజుల క్రితం ఇంటికి వచ్చి చదువుకోవడం ఇష్టం లేదని కుటుంబ సభ్యులకు చెప్పాడు. మనస్తాపానికి గురవుతూ మంగళవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## సైబర్ క్రైమ్ మోసగాళ్ళ వలలో పడకుండా జాగ్రతగా ఉండాలి

**-చెన్నూర్ పట్టణ సిఐ పి దేవేందర్ రావు**



**చెన్నూర్ జూలై 15 (నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణం లోని ఆదర్శ్ నగర్ కి చెందిన రత్న రాజేశ్ రెడ్డి అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం సైబర్ క్రైమ్ మోసగాళ్ళ చేతిలో 50,000/రూపాయలు పోగొట్టుకోవడం జరిగింధి, వెంటనే పోలీసు స్టేషన్ కి వెళ్ళిన బాధితుడు ఫిర్యాదు చేయగా చెన్నూర్ పోలీస్ స్టేషన్ సిఐ పి దేవేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి సైబర్ మోసగాడి అక్కౌంట్ నుండి రాజేశ్ రెడ్డి అక్కౌంట్ కి 16,000/- రూపాయల ట్రాన్సఫర్ ఆర్డర్ కాపీ ని ఈ రోజు చెన్నూర్ పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింధి, ఈ సందర్బంగా పట్టణ సీఐ పి దేవేందర్ రావు మాట్లాడుతూ ప్రజలు అంధరు సైబర్ క్రైమ్ మోసగాళ్ళ వలలో పడకుండా జాగ్రతగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని ఈ కీలక కాలాన్ని గోల్డెన్ హవారూ అంటారు అని తెలియజేశారు, ఈ సైబర్ నేరం ఇన్వెస్టిగేషన్ లో చాకచక్యంగా వ్యవహరించిన చెన్నూర్ పిఎస్ సైబర్ వారియర్ ఎన్ జీవన్ రావు ని సిఐ దేవేందర్ రావు అబినంధించారు.

## దోబీ ఘాట్ ఏర్పాటు చేయాలి



**నస్పూర్, జులై 15(నినాదం)** సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సింగరేణి యాజమాన్యం దోబీ ఘాట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తంగళ్ళపల్లి వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ రజకుల సమస్యల గురించి మా కులదైవం మడేల్ అయ్యా గుడి నిర్మించుకోవడం కోసం గతంలో జీఎం . గారికి తెలియజేయడం జరిగిందనీ పేర్కొన్నారు. యాజమాన్యం చొరవతో దేవుడిని పెట్టుకొని పూజలు నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మాకు గుడికి మట్టిని కొట్టించి దోబీగాటు స్థలాన్ని పరిశీలించగలరని పేర్కొన్నారు. దోబీ ఘాట్ లేక కులవృత్తి కోల్పోవడం జరుగుతున్నదని సింగపూర్ ఆర్ అందర్ కాలనీలో గ్రామ సేవలు చేయలేకపోవడం జరుగుతుందనీ రజకులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో .తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి .పాయిరాల రాములు .జిల్లా కమిటీ సభ్యులు పాయిరాల శంకర్ .గ్రామ కమిటీ అధ్యక్షులు .కొండపర్తి రవి. కొండపర్తి బాపు .పాయిరాల ప్రశాంత్. సంజీవ్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో తిరుగుతాం.. ప్రజా సమస్యలపై పోరాడుతాం..

**పల్లెబాట పట్టిన పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష**

**ఓదెల, (సుల్తానాబాద్) జూలై 15 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్అధికారంలోకి వచ్చిన తర్వాత,గ్రామాల్లో పరిస్థితులు దయనీయంగా మారాయని,పెద్దపల్లి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పల్లె బాట కార్యక్రమాలు నిర్వహించి, ప్రజా సమస్యలపై పోరాడుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష తెలిపారు.తెలంగాణ రా ష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నియోజకవర్గంలోని ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పెద్దపల్లి ని యోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష, స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్య టించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని, ఆ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉప్పరపల్లి గ్రా మంలో ప్రధానంగా మూడు సమస్యలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు దాసరి ఉషకు తెలియజేశారు. గ్రామంలో చెత్తాచెదారం అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలో రోజువారి చెత్త సేకరించాల్సిన,గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో డీజిల్



లేనందువల్లనే, ట్రాక్టర్ రావడం లేదని అన్నారు. అందువల్ల చెత్తను ఇంటి వద్దనే తగలబెట్టాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఉషకు విన్నవించారు.తగలబెట్టిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల దుర్వాసనల వల్ల గ్రామస్తులు, చిన్నారు లు అస్వస్థకు గురవుతున్నారని అన్నారు. డ్రై నేజీ వ్యవస్థ పరిశు భ్రంగా లేకపోవడంతో, ఈ వ ర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరి యా వ్యాధులతో గ్రామస్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే వ్యవసా యనాట్ల సీజన్ పట్ల యూరియా కొరత చాలా ఇబ్బందిగా ఉందని, సరైన సమయంలో యూరి యా దొరకడం లేదని తెలిపారు.గ్రామ సమస్యల ను విన్నవించాలంటే,ఎక్కడికి వెళ్లాలో, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి గ్రామంలో నెలకొందని అన్నారు.వృద్ధులకు పింఛన్, రేషన్ కార్డులు ఇప్పటివరకు గ్రామంలో 50 మంది ప్ర జలకు సరిగా లేవని తెలియజేశారు. రాష్ట్ర ప్రభు త్వంమొద్దు నిద్ర వ్యవస్థలో ఉందని మండి పడ్డా రు. కనీసం గ్రామంలోని సమస్యలను, గ్రామాలను పట్టించుకునే దిక్కులేని పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం లో కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆనాడు తన ప్రా ణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణ రా ష్ట్రాన్ని ఎంతో బాధ్యతతో తెలంగాణ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో అన్ని రంగాల్లో పరుగులు పెట్టించిన ఘనత కేసిఆర్ గారిదేనని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు, రైతులకు ఆ నాటి కేసిఆర్ పాలన..ఈనాటి రేవంత్ రెడ్డి పాల న.. ఎలా ఉందో చాలా స్పష్టంగా అర్థం అవుతుం దని తెలిపారు. ఆరు గ్యారెంటీలు.. అడ్డగోలు హా మీలు, అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వ చ్చిన కాంగ్రెస్ సర్కార్ ఏ ఒక్క హామీని పూర్తి స్థా యిలో నెరవేర్చకపోయిందని ఆగ్రహం వ్యక్తం చే శారు.అనంతరం ఉప్పరపల్లిగ్రామంలో స్వచ్ఛభా రత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజక వ ర్గంలోని అన్ని గ్రామాలలో పల్లెబాట కార్యక్రమా న్ని నిర్వహించి, ప్రజా సమస్యలను ప రిష్కరించే దాకా, మోసపూరిత కాంగ్రెస్ సర్కారుపై పోరాడు తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ

**-అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**జమ్మికుంట, జులై 16 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మండలాల వారిగా పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ కార్యాచరణను రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపిదేయంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని ఎందుకు అనుగుణంగా క్యాడర్ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్ నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆ పార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుందని అన్నారు. తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆ డబుల్ బెడ్ రూమ్లో ఇండ్ల ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.

## మహాధర్నాలో మంథని మాజీ ఎమ్మెల్యే




**మంథని జూలై 15( నినాదం):**
బ్యాక్వర్డ్ క్లాసెస్ పబ్లిక్ రిప్రజెంటిటివ్ ఫోరం వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టి బీసీల మహాధర్నా లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. బీసీ మహాధర్నాకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బీసీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మంథని నుంచి నియోజకవర్గంలోని బీసీ నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలి వెళ్లి హైదారాబాద్ లో జరిగిన బీసీ మహదర్నాలో పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

**ఆరోపణలపై బహిరంగంగా చర్చకు సిద్ధం**
**కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య**

**జమ్మికుంట, జులై 16 (నినాదం):**
భూ కబ్జాలకు పాల్పడిన వాళ్లే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని, బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ అన్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. గత కొంతకాలంగా గ్రామంలో రాజకీయంగా నేనంటే గిట్టని కొంతమంది కలిసి, నేను భూమి కబ్జా చేశానని తప్పుగా ఆరోపణలు చేశారన్నారు. ఈ క్రమములో కోరపల్లిలో జమ్మికుంట మండలం తాసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో బ్యానర్ పట్టుకొని నాపై అసత్యపు ప్రచారం చేసారన్నారు.కానీ దొంగే..దొంగ దొంగ అని అన్నట్లుగా బ్యానర్ ప్రదర్శించిన వాళ్లే భూ కబ్జాలకు పాల్పడ్డారని, వాళ్ల అన్ని వివరాలు నిన్నటి సోమవారం నాడు ప్రజావాణిలో కలెక్టర్ కి ఇవ్వడం జరిగిందన్నారు. మండల్ తాసిల్దార్ కార్యాలయం నుండి సమాచార హక్కు చట్టం ప్రకారం వాళ్ల కబ్జాల బాగోతం తీయడం జరిగింది అని తెలిపారు. పత్రికా ముఖంగా చూపెట్టడం జరుగుతుంది అని అన్నారు.అలాగే పాస్టర్ అనిల్ కుమార్ ఇతను మా గ్రామానికి ఆరు సంవత్సరాల క్రితం రావడం జరిగిందన్నారు. కానీ 20 సంవత్సరాల క్రితమే తనకి నారాయణరావు రాసినట్టుగా అతను మాట్లాడుతున్నాడని, కానీ పోల్సని నారాయణరావు చేతిరత అందరికీ తెలుసు అని, బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. 969 / బి 5 గుంటలు భూమి రాయించుకొని 968 / ఏ మా తల్లి యొక్క భూమి పైకి వచ్చుకుంటా అమాయకులైన కొంత మందిని,



ఎప్పుడు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తూ రాజకీయంగా గిట్టని వాళ్ల తో చేతులు కలిపి నా మీద కక్ష పూరితమైన ఆరోపణ లు చేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే గిరవెన శ్రీనివాస్ వీళ్ళకి తోడుగా ఇతను ,,పాడి లీలాదేవి భూమిని నేను నాతో పాటు కొంతమంది యాదవులు కొనుగోలు చేస్తే దానిని కూడా 12 ఎకరాల 13 గుంటలు ఒక తప్పుడు ఆర్ వో ఆర్ సర్టిఫికెట్ సృష్టించుకుని తాసిల్దార్ భాస్కరరావు ఇచ్చినట్టుగా ఫేక్ సర్టిఫికెట్ సృష్టించడం జరిగింది అన్నారు తాసిల్దార్ భాస్కరరావు 2011 సంవత్సరం 6 నెలలో ఇక్కడ నుండి బదిలీపై వెళ్లగా భాస్కరరావు 9 నెలలో ఉన్నట్టు అక్రమంగా రెవెన్యూ రికార్డులో భూమి ఎక్కించుకొని నాదే అనుకుంటూ అధికారుల చుట్టూ తిరుగుకుంటూ, నా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఈ సందర్భంగా వివరించారు. అతనే స్వయంగా సివిల్ కేస్ కోర్టులో వేసిన దాంట్లో 40 ఎకరాల కబ్జాకు పాడి లీలాదేవి యొక్క భూమి వాళ్ల తండ్రి పేరు మీద వన్ బి లో ఎమ్మార్వో ఆఫీస్ లో భద్రంగా ఉన్న వన్ బీలో 12 ఎకరాల 11 గుంటలు ఎక్కించి రెవెన్యూ రికార్డులో ట్యాప్ రింగ్ కు పాల్పడ్డట్టుగా తెలిపారు. ఇతనితో పాటు పింగిలి రాకేష్ కాంగ్రెస్ పార్టీ ఫిషరీష్ చైర్మన్ అని చెప్పుకుంటూ మా ఊరి గోపాల్ రెడ్డి తల్లి పింగిలి నరసమ్మ పేరు గల భూమి971 సర్వే లో 18 గుంటలు భూమి వీళ్ళ తాత పేరు పింగిలి నరసయ్యగా ఉంటే పింగిలి నరసమ్మను, పింగిలి నరసయ్యగా దిద్దుకొని ఆ 18 గుంటలు మాది అని ఆ రికార్డులో మార్పు చేసుకొని వాళ్ళ తండ్రి పింగళి చెక్రపాణి పేరు మీద అట్టి భూమిని విలాసతూ చేసుకున్నారని అన్నారు. వారిదేమో రెడ్డి కులం, ఈ పింగిలి రాకేష్ దేమో తెనుగు కులం, పింగిలి రాకేష్ అనే వ్యక్తి చీటింగ్ చేసుకుంటూ,కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని దౌర్జన్యాలకు దిగుతూ,ఇతను నామీద ఫేస్బుక్లో, సోషల్ మీడియాలో,అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మా ఊరి కోరపల్లి మాజీ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ అనే వ్యక్తి, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి ద్వారా 889 సర్వేనెంబర్ 5 ఎకరాల 14 గుంటల భూమిని వాళ్ల భార్య కందికట్ల సంధ్యారాణి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. కానీ పింగళి వెంకటేశ్వర రెడ్డి కి,,నేను తీసుకున్న సమాచార హక్కు చట్టం పాహ నీ లో పట్టగనీ లేదు, కావాలని వెంకటేశ్వర రెడ్డి నీ మభ్యపెట్టి,రెవెన్యూ అధికారులను కూడా మభ్యపెట్టి, మధుసూదన్ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మోకా మీదికి రాకుండా కొంతమంది పోలీసు వారి దగ్గరికి వెళ్లి,తప్పుడు సమాచారం ఇచ్చి, గత సంవత్సరము గొడవ పెట్టి అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. దీనికి అంతటికి కారణం కందికట్ల మదుసూదన్ , గరవేనా శ్రీనివాస్, ఫాస్టర్ అనిల్ లు వీరందరూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కోరపల్లి గ్రామంలో బహిరంగా చర్చకు నేను సిద్ధమని తెలిపారు.వీళ్ళందరూ ఒక గ్రూపుగా ఏర్పడి వీళ్ళే తప్పుడుగా రెవెన్యూ రికార్డులను మార్చి, భూ కబ్జాలకు పాల్పడి తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి ఈ భూములు కబ్జా చేసిందే కాకుండా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో కాలి గ్రఫిపై శిక్షణ



**మల్యాల జులై 15 నినాదం:** మల్యాల ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం కాలి గ్రఫి పై నిపుణులు గడ్డం శ్రీధర్ శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ మాట్లాడుతూ కాలి గ్రఫ్ తో చేతిరాత అభివృద్ధి చెందుతుంది అంతేకా కుండా కాలిగ్రఫీ ఒక కల దీని ద్వారా ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు .అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.